TIMES OF VARTHA (05-03-24)_times of varha main (13-2).qxd 3/5/2024 6:32 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 05 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 240 | పేజీలు 08 | వెల : 6/-


## తెలంగాణ అభివృద్ధికి

# ఎంతో చేశాం..

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటే
- వాటికి దోచుకోవడం, అబద్ధాలు చెప్పడమే తెలుసు
- 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే
- మోడీ అంటేనే గ్యారంటీ : ఆదిలాబాద్ బీజేపీ బహిరంగ సభలో ప్రధాని మోడీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివాసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. సమ్మక్క, సారక్క పేరుతో యూనివర్సిటీ, హైదరాబాద్‌లో రాంజీ గోండు పేరుతో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేశామని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి ప్రధాని విచ్చేశారు. తదనంతరం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొన్నారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు. మీ ఆశ్వీరాదం కావాలి' అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో గ్రామగ్రామానికి వెళ్లి బీజేపీకి ఓట్లు వేయాలని ప్రజలను కోరాలని పిలుపునిచ్చారు. 400 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కూడా కమిట్‌మెంట్‌తో పనిచేయాలని కోరారు. రామమందిర నిర్మాణంలో తెలంగాణ పాత్ర ఉందన్నారు. ఇది ఎన్నికల సభ కాదన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం అంతా ఇక్కడకు వచ్చినట్టు ఉందని చెప్పారు. 15 రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నొక్కి చెప్పారు. దేశంలో ఏడు టెక్స్‌టైల్ పార్కులను ప్రారంభిస్తే తెలంగాణకు ఒకటి కేటాయించామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఆ రెండు కుటుంబ పార్టీలకు అబద్ధాలు చెప్పడం, దోచుకోవడమే తెలుసునని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్నారు. అయినా, కాంగ్రెస్ ప్రభుత్వం సైలెంట్‌గా ఉంటున్నదనీ, మొన్నటి దాకా మీరు దోచుకున్నారు..ఇప్పుడు మేము దోచుకుంటామన్నట్టుగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

మిగతా 8లో..

## విద్యపై పెట్టే ఖర్చు..

# భవిష్యత్తుకు పెట్టుబడి

- ప్రభుత్వ పాఠశాలలో చదివే ఈ స్థాయికి వచ్చా
- గురుకులాల్లో మౌలిక వసతులను పట్టించుకోని బీఆర్ఎస్
- నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- ఓర్వలేకే విమర్శలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క
- గౌరవాన్ని నిలబెట్టుకోవాలి : మంత్రి పొన్నం





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ (ముఖ్యమంత్రి) స్థాయికి వచ్చానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో లెక్చరర్లు, టీచర్లు, పోలీసులతో పాటు వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివానే తప్ప %ొా%గుంటూరు, గుడివాడ కార్పొరేట్ విద్యాలయాల్లో చదవలేదని అన్నారు. తనకు ఇంగ్లీషు రాదని కొంత మంది హేళనగా మాట్లాడుతున్నారనీ, అయితే చైనా, జపాన్ లాంటి దేశాలు ఇంగ్లీషు రాకపోయినా ఉత్పత్తిలో ప్రపంచంతో పోటీ పడుతున్నాయని చెప్పారు. గురుకులాల్లో విద్యార్థులకు మంచి ఇంగ్లీషు నేర్పించాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వేలాది గురుకులాలను నిర్మించామని బీఆర్ఎస్ పాలకులు గొప్ప చెప్పుకుంటున్నారనీ, అయితే వాటిలో మౌలిక వసతులను ఎందుకు కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. వాటికి శాశ్వత భవనాలను నిర్మించలేదనీ, అద్దె భవనాల్లో విద్యార్థులు అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మౌలిక వసతులతో ఉండేలా మోడల్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రయోగాత్మకంగా కొడంగల్‌లో 25 ఎకరాల్లో పనులు మొదలు పెట్టామనీ, అవకాశమున్న ప్రతి నియోజకవర్గంలో ఇలాంటివి అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు. విద్యపై పెట్టేది ఖర్చుగా కాకుండా తమ ప్రభుత్వం భవిష్యత్తుకు పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నదని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హేతుబద్ధీకరణ పేరుతో ఆరు వేల పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. ఆయా కులవృత్తులు చేసే వారి పిల్లలు కూడా వాటినే

మిగతా 8లో..

## నేడు సికింద్రాబాద్, సంగారెడ్డిలలో మోదీ పర్యటన



- ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకోనున్న ప్రధాని
- అక్కడి నుంచి పటాన్ చెరు..
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు
- అనంతరం రాజకీయ ప్రసంగం
- సోమవారం రాత్రే హైదరాబాద్‌కు చేరుకుని బస

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ రెండో రోజు మంగళవారం సికింద్రాబాద్, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సోమవారం రాత్రే ప్రధాని హైదరాబాద్‌కు చేరుకుని రాజ్‌భవన్‌లో బస చేశారు. మంగళవారం ఉదయం రాజ్ భవన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. అక్కడ అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసిన తర్వాత బేగంపేట ఎయిర్‌పోర్టుకు వస్తారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10:45 గంటల సమయంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు శివార్లలోని పటేల్‌గూడలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు వస్తారు. తొలుత అధికారిక వేదికపై వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేస్తారు. తర్వాత సమీపంలోనే ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికపై ప్రసంగం చేస్తారు.

### సభకు ఏర్పాట్లు పూర్తి.. భారీగా బందోబస్తు

ప్రధాని సభ కోసం పటాన్‌చెరులోని పటేల్‌గూడ సభా వేదిక వద్ద 23 ఎకరాల్లో భారీగా ఏర్పాట్లు చేశారు.

మిగతా 8లో..

# భవిష్యత్ బిఆర్ఎస్‌దే

- నలుగురితో బీఆర్ఎస్ తొలి జాబితా
- సిట్టింగ్‌ఎంపీలు నామా,మాలోత్ కవితకు మళ్లీ చాన్స్
- కరీంనగర్‌లో వినోద్, పెద్దపల్లి నుంచి కొప్పుల
- పాలమూరు స్థానిక అభ్యర్థిగాఆల వెంకటేశ్వర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావ డం లేదని, సర్కార్ తీరుపై ప్రజల్లో విసు గు ప్రారంభమైందని బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖరరావు అన్నారు. కాంగ్రెస్ నే తలు వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారని, కాం గ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అంశాల కోసం మనం వెతుక్కోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వమే మనకు ఎజెండా ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి ప్రతిపక్ష రుచి చూపిద్దామని పిలుపునిచ్చారు. రాబోయే కాలం తమదేనని ధీమా వ్యక్తం చేశారు.లోక్‌సభ ఎన్నికల కార్యాచరణలో భాగంగా రెండు రోజులుగా ఆయా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో కెసిఆర్ సమావేశమవుతు న్నారు. సోమవారం ఖమ్మం, మహబూబాబాద్ ని యోజకవర్గాల నేతలతో భేటీ అయ్యారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు, ఎంపీలు కేశవరావు,వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వర రావు, మాలోతు కవిత, మాజీ మంత్రులు, ఎంఎల్‌ఎలు, మాజీ ఎంఎల్‌ఎలు, సహా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేస్తామని, ప్రజల దగ్గర ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని కెటిఆర్ అన్నారు.

**గతంలో భట్టి చెప్పిన మాటలు ఒట్టి మాటలు అని అర్థమయ్యింది**

గత ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడిన విషయాన్ని కెటిఆర్ వీడియోలు, అప్పటి మంత్రుల ప్రకనటలను సాక్షాలతో సహా మీడియా ముందుంచారు. అప్పటి సిఎల్‌పి నేత ఇప్పటి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ..ఎల్‌ఆర్‌ఎస్ కోసం ప్రజలు ఎవరు ప్రభుత్వానికి డబ్బులు కట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి డబ్బులు దోచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని విమర్శించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రజల జేబుల నుంచి డబ్బులను దోచుకోవడానికే ఎల్‌ఆర్‌ఎస్ స్కీం అమలు చేస్తున్నారని కెటిఆర్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద మార్చి 31వ తేదీ లోపల ఎల్‌ఆర్‌ఎస్ డబ్బులు కట్టాలని దరఖాస్తుదారులకు అధికారులకు నేరుగా ఫోన్ కాల్స్ చేస్తున్నారని, మరి ఇది రాష్ట్ర ప్రజల రక్తాన్ని తాగడం కాదా..? అని ప్రశ్నించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులుదారులు ఎవరూ ఫీజు కట్టవద్దని, అధికారులు ఎవరైనా డబ్బులు కట్టమని అడిగితే గతంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియోలను చూపించి నిలదీయాలని ప్రజలకు సూచించారు. గతంలో భట్టి చెప్పిన మాటలు ఒట్టి మాటలు అని అర్థమైందని కెటిఆర్ ఎద్దేవా చేశారు.

**ఎల్‌ఆర్‌ఎస్‌కు ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలి**

ఎల్‌ఆర్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న 25 లక్షల 44 వేలమంది లబ్ధిదారుల పైన కనీసం లక్ష రూపాయల చొప్పున భారాన్ని మోపేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందని కెటిఆర్ అన్నారు. మొత్తం రాష్ట్ర ప్రజల నుంచి ఈ ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా 20 వేల కోట్ల రూపాయలను దోచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా అధికారంలో ఉన్నప్పుడు మరొక తీరుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రుల వైఖరిపై కెటిఆర్ మండిపడ్డారు.

ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగేలా ఎల్‌ఆర్‌ఎస్‌ను ఎలాంటి చార్జీలు లేకుండా అమలు చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తమ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్‌ఆర్‌ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని కెటిఆర్ హెచ్చరించారు.

**నో ఎల్‌ఆర్‌ఎస్.. నో బిఆర్‌ఎస్ అన్న ఉత్తమ్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు?**

ఒక ఒకప్పుడు నో ఎల్‌ఆర్‌ఎస్ –..నో బిఆర్‌ఎస్ అన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈరోజు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని కెటిఆర్ నిలదీశారు. ఇప్పుడు ప్రజలు నో కాంగ్రెస్ అంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అప్పుడు ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని చెప్పిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఈరోజు ప్రభుత్వం అడ్డగోలుగా రాష్ట్ర ప్రజల దగ్గర ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో డబ్బులు లాక్కోవడం పైన స్పందించాలని డిమాండ్ చేశారు. ఇదే ఎల్‌ఆర్‌ఎస్ అంశం పైన మంత్రి సీతక్క మాట్లాడుతూ డబ్బులు దోచుకోవడానికే ఎఆర్‌ఎస్ పెట్టారని అన్నారని, మరి ఈరోజు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎల్‌ఆర్‌ఎస్‌పైన మంత్రి

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
05-03-2024
2

## పోలియో రహిత సమాజం



మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రెండో రోజు పోలియో కార్యక్రమం నికి గృహ సందర్శనమునకు మన మండలంలోని గృహాలు 1345 కు గాను 8423 గృహాలు 119 మంది సిబ్బంది మండలంలో ఆశాలు మరియు అంగన్వాడి మరియు వాలంటీర్లు కలిపి మూడు రూట్లుగా ఏర్పడి చేసినారు గృహ సందర్శనం చేసినప్పుడు 117 పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయడం జరిగినది అదేవిధంగా సూపర్వైజర్లు 91 గృహాలను సందర్శన చేసినారు .ఈ కార్యక్రమం మొత్తం మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో చేయనైనది. కార్యక్రమానికి సూపర్వైజర్లు వీరేందర్, కృష్ణారావు, రేచల్, పండరి ,వెంకట్ ,ఉదయ్, సైదులు, అరుణ ,ఉదయ్ ,శ్రీను పాల్గొన్నారు.

## భారతదేశ పోలియో రహిత దేశంగా ఉండాలి

ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గాంధీనగర్ గ్రామంలో గుంటి బాన్వి శ్రీ కి పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన స్థానిక పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం.జీరో- నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించుకొని భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ఉంచాలని దీనికి ప్రతి ఒక్క చిన్న పిల్లలు తల్లిదండ్రులు పాటుపడాలని ఆయన సూచించారు ఈ కార్య క్రమంలో ఏఎన్ఎం సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్లు శెట్టి జయలక్ష్మి, షేక్ షకీరా, ఆశా వర్కర్లు తాటికొండ ఈశ్వరి,షేక్ సఫియా,గ్రామ పెద్దలు పెనుగొండ వెంకన్న,వంగూరి రమేష్, కూర పాటు రామ్మోహన్ రాజు (రాము),పులిపాటి రాకేష్,జమ్ముల జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకులు వెంకన్న బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న ఏఎంసి చైర్మన్ నర్సింలు బి ఆర్ ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్స్ వాడ మండల , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దొడ్ల వెంకట్రాంరెడ్డి స్వ గృహంలో సోమవారం బర్త్ డే సందర్భంగ శాల్వ కప్పి, కేక్ కట్ చేసి, బర్త్ డే వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్ష లు తెలియజేసిన బాన్స్ వాడ ఏఎంసి చైర్మన్ నేర్రే నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, బోర్లం గ్రామ బారాస నాయకులు. ఈ కార్యక్రమం లోబాన్స్ వాడ మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి టి. రాజేశ్వర్ గౌడ్, బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బి ఆర్ ఎస్ మండల పార్టీ కోశాధికారి మన్నె చిన్న సాయిలు,మాజీ వార్డ్ మెంబర్స్ మన్నె నాగభూషణం, పూజం జీవన్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి డాక్టర్ సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లంలో ఘనంగా గృహజ్యోతి పథకం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఇంచార్జ్ మాజీ (ఎమ్మెల్యే )సహకారంతో బోర్లం గ్రామంలో 200 యూనిట్ల కరెంటు బిల్లును జీరో బిల్ రీడింగా ఫ్రీ కరెంటు అందించడం జరిగింది. లబ్ధిదారులకు 200 యూనిట్ల కరెంటు బిల్లు ఫ్రీగా అందజేయడం పట్ల గ్రామప్రజలు ,గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి,సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి , నుగురుపెద్ద బసవయ్య ,మాజీ ఎంపీటీసీ విటల్ ,మద్దెలచెరు గంగారం, కమ్మరి నర్సింలు,గడ్డి సాయిలు ,భూమేష్ పోతరాజు లింగం ,మద్దిలచయ,గాండ్ల పెద్ద బసవయ్య, డ్రైవర్ వెంక గౌడ్, పుట్టి రాములు ,పుట్టి బసవయ్య, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, లైన్మెన్ అంబర్ సింగ్, రీడింగ్ శివ, క్యాజువల్ లైన్మెన్ శ్రీపాల్, ప్రజలతోపాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలు

**జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలి: టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు**

**ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం: ఎస్ఐ కె.మధుబాబు**

**ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలు ఎంపీడీఓ లకావత్ రాజు**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ ఫస్ట్ ఫ్లోర్ నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని సోమవారం ఎంపీడీఓ లకావత్ రాజు,ఎస్ఐ కడగండ్ల మధుబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు,టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు పల్లా కొండలరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు, వైఎస్ఆర్టిపి మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,డిసిసిబి బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐ, ఎంపీడీఓలు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి జర్నలిజం అని,జర్నలిస్టులు వాస్తవాలను వెల్లడించాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మండలంలో పనిచేసే జర్నలిస్టులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని తెలిపారు.తదుపరి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజల దృష్టికి ప్రజల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేది జర్నలిస్టులు అని కొనియాడారు. తదుపరి సీనియర్ పాత్రికేయులు పల్లా కొండల రావు మాట్లాడుతూ జర్నలిజం అంటే అవినీతి, అన్యాయాన్ని వెలికితీసే వాచ్ డాగ్ అని అభివర్ణించారు. జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా పని చేయాలని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తు ప్రజల మన్నలను పొందాలని సూచించారు. పరిశోధనాత్మక జర్నలిజం మాయమవుతోందని,ప్రజల సమస్యలకు చోటు లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ ప్రింట్ మీడియా ప్రతినిధులు వాస్తవాలను ప్రజలకు అందించి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు.జర్నలిజం కత్తిమీద సాములాంటిదని జర్నలిస్టులు ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా నిలవాలని మాజీ జెడ్పీటీసీ భానోత్ కొండా అన్నారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పడిన బోనకల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల కోసం పనిచేయాలని సూచించారు.టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధి పత్రికలని,మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ పత్రిక సేవలు అమోఘమని కొనియాడారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం వద్దకు,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళుతూ ప్రజల మన్నలను పొందాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు అన్నారు.చిన్న పెద్ద పత్రికలంటూ ఏమీ తేడా లేవని నిజాన్ని నిగ్గు తేల్చే వారే నిజమైన పాత్రికేయులని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎంగిరి అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి మాట్లాడుతూ మండల కేంద్రంలో మొట్ట మొదటి సారిగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించడం శుభ పరిణామం అని రానున్న రోజుల్లో ప్రజా సమస్యలే మా గళంగా ప్రజలకు ప్రభుత్వానికి వారాధిలా పని చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడిని తీసుకొస్తామని అన్నారు.రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్,వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి,ఏసూపోగు హేమూన్,శ్రీపాటీ నాగరాజు, కేవీపీస్ నాయకులు ఎసుపోగు బాబు,రైతు సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు,ఎస్టి సెల్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ కార్యదర్శి భూక్యా శ్రీను,ఉపాధ్యక్షులు మందా సత్యనందం, యార్లగడ్డ శ్రీనివాసరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగళ గౌతం, ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్సకట్ల సంజీవరావు,సభ్యులు యంగల అమరయ్య షేక్ పెంటు సాహెబ్ షేక్,మదర్ సాహెబ్, మాగీ ముఖేష్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్,దారెల్లి రాకేష్, కొణతాపల్లి నాగేశ్వరరావు, బ్రహ్మంజనేయులు ఉన్నారు.

# సత్తుపల్లి అభివృద్ధి సహకరిస్తా : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




సత్తుపల్లి అభివృద్ధి లో వందశాతం సహకరిస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి సత్తుపల్లి మునిసిపాలిటీ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్నారు. మునిసిపాలిటీ బడ్జెట్లో 2024-25 వార్షిక బడ్జెట్ కౌన్సిల్ ఆమోదం పిదప ప్రభుత్వానికి సమర్పించాల్సివుంది. సమావేశంలో 2024-25 అంచనా బడ్జెట్, 2023-24 సవరణ బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2024-25 వార్షిక బడ్జెట్లో ప్రారంభ నిల్వ రూ. 256.48 లక్షలు కాగా, సాధారణ వ్యయము 851.99 లక్షలు, మొత్తం సాధారణ వ్యయము 1,108.47 లక్షలుగా చూపారు. 2024-25 సంవత్సరంలో క్యాపిటల్ ఆదాయం రూ. 2,718.56 లక్షలుగా, మొత్తం ఆదాయం 3,827.03 లక్షలుగా ప్రవేశపెట్టారు. 2024-25 సంవత్సరంలో సాధారణ వ్యయం 1,095.63 లక్షలు కాగా, క్యాపిటల్ వ్యయం 2,718.56 లక్షలు, మొత్తం వ్యయం 3,814.19 లక్షలు, మిగులు 12.84 లక్షలుగా ఉంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని, పదవి వచ్చినప్పుడు, ఆ పదవికి వన్నె తెచ్చేవిధంగా, మెరుగైన సేవలతో ప్రజల మనస్సులో శాశ్వతంగా ఉండాలన్నారు. సత్తుపల్లి ని అభివృద్ధి లో ముందంజలో తీసుకువెళ్లాడానికి చర్యలు చేపడతామన్నారు. మంజూరు నిధులు విడుదల చేస్తామని, అవసరమయ్యే నిధులు ఇస్తామని ఆయన. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. భవిష్యత్తులో జనాభా ప్రాతిపదికన అన్ని డివిజన్లకు నిధుల కేటాయింపు చేయాలన్నారు. త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఏ ఒక్క ఇంటికి త్రాగునీరు రాలేదని ఫిర్యాదు వుండకూడదన్నారు. స్వంత ఇంటిని ఏ రకంగా చక్కదిద్దుకుంటామో, రాబోయే రోజుల్లో సత్తుపల్లి మునిసిపాలిటీ ని చక్కదిద్దాలన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మాట్లాడుతూ, మునిసిపాలిటీ లో దుబారా, వృధా ఖర్చు అరికట్టాలన్నారు. మోటార్ల, ట్రాక్టర్ల రిపేర్లకు జవాబుదారీ ఉండాలన్నారు. సిబ్బంది హాజరు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రెయిన్స్ ల నిర్వహణ సరిగ్గా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై సత్వరం స్పందించాలని, అభివృద్ధి కి సహకరించాలన్నారు. అంతకుముందు సత్తుపల్లి ఎమ్మెల్యే గా ఎన్నికైన డా. మట్టా రాగమయి, సత్తుపల్లి మునిసిపాలిటీ ఎక్స్ ఆఫీషియో సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ ఎస్. మహేష్, వైస్ చైర్ పర్సన్ సుజలా రాణి, కమీషనర్ రవి బాబు, కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్

టైమ్స్ అఫ్ వార్త - చింతకాని

ప్రభుత్వ ఉద్యోగం సాదించాలి అంటే విపరీతమైన పోటీ ఉన్న ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి. అలాంటిది. చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చెరుకు స్వప్న ఏకముగా రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై ఔరా అనిపించింది. గత నెల క్రితం జిల్లా కోర్ట్ లో జూనియర్ అస్సిటెంట్ ఉద్యోగం సాధించి విధుల్లో చేరిన స్వప్న నెల తిరగక ముందే గురుకుల తిరగక ముందే తెలంగాణ గురుకులం లో గణిత ఉపాధ్యురాలుగా ఉదోగం సాధించింది. ఈ రోజు అప్పోయింట్మెంట్ ఆర్డర్స్ నాలుగు గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నది. తన భర్త సట్టు వెంకట్రావు ఎక్కువగా చదువుకోక పోయిన తనను అన్నివిధాలుగా ప్రోత్సహించటం వల్ల ఈ ఉదోగం సాదించగలిగాన్ని పేర్కొన్నది.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) తాడుకోలు, కోయగుట్ట వద్ద, బాన్సువాడలో సోమవారం సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగాగురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి. శోభ రాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా స.హా చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం హాజరై మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు విద్యా హక్కు చట్టం, బాల కార్మిక హక్కు చట్టం, బాల్య వివాహాల నివారణ హక్కు చట్టం, ఇతర చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగినది. కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష సమాచార హక్కు చట్టం 2005 గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి జిల్లా న్యాయ సలహాదారులు న్యాయవాది టి. నరసింహస్వామి చారి, విద్యార్థినులకు గృహ హింస చట్టం, వరకట్న వేధింపులు, అత్యాచారాలు, తదితర చట్టాల పైన అవగాహన కల్పించారు. విద్యార్థినిలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి వడ్ల శివరాం, శ్రీను, గురుకుల పాఠశాల విద్యార్థినులు, అధ్యాపక బృందం, ప్రిన్సిపాల్, తదితరులు, పాల్గొన్నారు.

## నర్సరీ, ఉపాధి పనులను పరిశీలించిన ఎం.పి.డి.ఓ

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండలంలోని యాచారంలో సోమవారం నర్సరీ, ఉపాధి పనులను ఎం.పి.డి.ఓ సంతోష్ కుమార్ పరిశీలించారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కలకు నీరు సక్రమంగా అందిచాలని మొక్కలలో గడ్డి ఉంటే తీయించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.

## వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న సంగమేశ్వర కాలనీ బారాస నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీ ప్రాంతానికి చెందిన బారాస మైనార్టీ ముఖ్య కార్యకర్త గౌస్ కూతురు వివాహ విందు వేడుకల్లో సోమవారం ముఖ్య నాయకులు పాల్గొని వరుడిని ఆశీర్వదించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డ్ కౌన్సిలర్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, ఏడవ వాడు కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌండ, తోపాటు బారాస బాన్సువాడ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు యూనుస్, బారాస ఆరో వార్డు అధ్యక్షుడు వడ్ల శివ, నాయకులు సమీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయని, అదేవిధంగా కిటికీలను అద్దాలను వెతుకు పోతున్నారని అవి శిధిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్‌తో పాటుగా వివిధ మండలాల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన వాటిని వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేసి అసంపూర్తిగా మిగిలిపోయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయటంతో పాటుగా అర్హులైన గతంలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి మాత్రమే పంపిణీ చేయాలని, గత ప్రభుత్వ కాలంలో పంపిణీ చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కేవలం పైరవీకారులకు అప్పటి అధికార పార్టీ కార్యకర్తలకు ఇచ్చారన్నారు. ఇప్పుడు అటువంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పైరవీకారులకు ఆస్కారం ఇవ్వకుండా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత దశాబ్దాల కాలంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు గత ప్రభుత్వం పంపిణీ చేయకపోవడంతో అనేక మంది నిరుపేదలు ఆశతో ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నగర కమిటీ సభ్యులు కటారి రాములు, మహేష్, అల్వాల్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 8న పాతబస్తీ మెట్రోకు సిఎం శంకుస్థాపన

## ఎంజిబిఎస్ నుంచి ఫలకనుమా వరకు 5.5 కి.మీ నిర్మాణం

## ప్రతి కిలోమీటర్‌కు ఒక స్టేషన్ ఏర్పాటు

## 8న సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన.. రెండో దశలో 70 కి.మీ నిర్మాణం

## రూ.18,900 కోట్ల వ్యయం అంచనా



హైదరాబాద్‌లో మెట్రో రెండో దశ పనులకు ముహూర్తం ఖరారైంది. ఎంజిబిఎస్-ఫలక్ నుమా మార్గంలో పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 8న ఈ కార్యక్రమం జరగనుంది. ఎంజిబిఎస్ నుంచి ఫలకనుమా వరకు 5.5 కిలోమీటర్లు మెట్రో లైన్ నిర్మిస్తారు. ప్రతి కిలోమీటర్ కు ఒక స్టేషన్ ఏర్పాటు చేస్తారు. సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలి బండ, షంషేర్ గంజ్ లలో మెట్రో స్టేషన్లు అందుబాటులోకి తీసుకొస్తారు. మెట్రో రెండో దశలో 70 కిలోమీటర్ల మార్గం నిర్మించాలన్నది అధికా రుల ప్రణాళిక. ఇందుకోసం అధికారులు డిపిఆర్‌ను రూపొందిస్తున్నారు. మరోవైపు ఎయిర్ పోర్ట్ మార్గంలో భూసార పరీక్షలు నిర్వహించారు. మెట్రో అలైన్మెంట్ ను ఎంపిక చేశారు.

# సమాచార హక్కు చట్టంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



## బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్ అభినవ్ భాస్కర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు, గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను సోమవారం అభినవ్ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టంను అమల్లోకి తెచ్చారని అన్నారు. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, ఆర్టీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధ్యక్షులు నమిండ్ల హరీష్, వరంగల్ జిల్లా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కెల్లి పవన్ కళ్యాణ్, వరంగల్ జిల్లా యువజన ఉపాధ్యక్షులు మంద ప్రవీణ్, బోయిని నగేష్, సురేష్, మనోజ్, అరుణ్ కుమార్, సిలువేరు సురేష్, విష్ణు, సంధ్య, భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని భార్యాభర్తల దుర్మరణం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజీ వాడి గ్రామ శివారు 44వ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ దుర్మరణం చెందారు. సీఐ సంతోస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన ఏనుగు జనార్దన్ రెడ్డి (47) భార్య ప్రతిభ (36), ఇద్దరు కలిసి స్కూటీపై పద్మాజివాడి గ్రామంలో బంధువుల అంత్యక్రియలకు బయలుదేరారు. వీరి వెనుక నుంచి గుర్తుతెలియని ట్రక్ వేగంగా ఢీకొనడంతో ప్రతిభ తల భాగం నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త జనార్దన్ రెడ్డి కాళ్లు విరిగిపోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. క్షతగాత్రుడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. మృతుని తల్లి సత్యవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. సీఐ సంతోష్ కుమార్,ఏ ఎస్ఐ నర్సయ్య లు ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా పర్యవేక్షించారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూరు మండలంలో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్యారంటీ పథకాలలో లబ్ధి పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేయానికి ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తీర్చిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశినగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నీటి కొరత ఏర్పడి తీవ్ర ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. వారు ఈ సమస్యను ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ కి తెలియజేయడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి చెప్పిన రెండు రోజుల్లోనే బోర్ బండిని పంపించి ఎస్సీ కాలనీలో బోర్ వేయించి నీటి సమస్య తీర్చడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. సదాశివనగర్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, నాయకులు సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కవీణ్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్ , గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, సింగర్ ఆస రాజు, ఆస సురేష్, బాలాజీ, కొమ్ము సాయిలు, సింగరాయపల్లి రాజేందర్ మరియు గ్రామస్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# బాన్సువాడ నియోజకవర్గం బిజెపి మండలాల నూతన అధ్యక్షుల నియామకం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బాన్సువాడ నియోజకవర్గం లో నూతన మండల బిజెపి అధ్యక్షులను నియమించినట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ఎండ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గం మోస్రా బిజెపి మండల అధ్యక్షుడిగా సంఘ అనిల్, చందూర్ బిజెపి మండల అధ్యక్షుడిగా మదిశెట్టి విట్టల్, బాన్సువాడ రూరల్ మండలం బిజెపి అధ్యక్షుడిగా దత్తాపురం సాయిబాబా, బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షుడుగా నాగేళా సాయికిరణ్, బాన్సువాడ టౌన్ బిజెపి అధ్యక్షుడిగా తృప్తి శివప్రసాద్ గుప్తా, కోటగిరి బిజెపి మండల అధ్యక్షుడిగా ఈ మూల నవీన్, రుద్రూర్ బిజెపి మండల అధ్యక్షుడిగా హరికృష్ణ, నసురుల్లాబాద్ మండల బిజెపి అధ్యక్షుడిగా సున్నం సాయిలు, వర్ని మండల బిజెపి అధ్యక్షుడిగా ఇల్తేమ్ శంకర్, పోతంగల్ బిజెపి మండల అధ్యక్షుడుగా ప్రకాష్ పటేల్ లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. నూతన బిజెపి మండల అధ్యక్షులు బాధ్యతలు నేటి నుండి తక్షణమే అమలు అవుతాయని ఆయన పేర్కొన్నారు. నూతన మండల అధ్యక్షులకు అభినందన లు, శుభాకాంక్షలు, తెలియజేశారు.

# కొల్లూరు లో పోచారం దగ్గర బంధువులు కాంగ్రెస్ పార్టీలో చేరిక...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన బారాస నాయకులు బాపురెడ్డి తన అనుచరులతో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధా రంగ ఆహ్వానం పలికారు. కొల్లూరు గ్రామం బారాస పార్టీకి కంచుకోటగా ఉండడంతో ఒకసారి గా మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బంధువులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పలువురుని విస్మయానికి గురిచేసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర ప్రజల నుండి వసూలు చేసిన పన్నులతోనే కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలకు నిధులు వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవ కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండల ప్రజాపరిషత్ కార్యలయంలో సోమవారం ప్రజాపాలన సేవ కేంద్రం ను ఎం.పి.డి.ఓ సంతోష్ కుమార్ ప్రారంబించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబందిత అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం కార్యవర్గాన్ని సోమవారం ఇంచార్జ్ గంగాధర్ దేశాయ్ కోటగిరి వారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవడం జరిగింది. బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా బాన్సువాడ పట్టణానికి చెందిన ఉడుత గంగాధర్ గుప్తకు అవకాశం లభించింది. తన నియమకానికి సహకరించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు, తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శాయశక్తుల కృషిచేసి బాన్సువాడ నియోజకవర్గం తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఇటుక బట్టి వ్యాపారి నాందేడ్ల రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం కొయ్యగుట్ట గ్రామానికి చెందిన ఇటుక బట్టి ప్రముఖ వ్యాపారి నాందేడ్ల రమేష్ సోమవారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితోపాటు పద్మశాలి సంఘం నియోజకవర్గ నాయకులు కొండ నగేష్, గాజుల రాజేశ్వర్, దయాల్ శ్రీనివాస తో పాటు యువకులు, గ్రామ ప్రజలు, తన అనుచర గణం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానం పలికారు. అంతకుముందు డీజే ఆటపాటలతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొయ్యగుట్ట గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, సభ నిర్వహించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు భోజన లు సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# గృహ జ్యోతి విద్యుత్తు బిల్లులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



జిల్లాలోని భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సోమవారం విద్యుత్ అధికారులు గృహ జ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టెంట్ హౌస్ స్వామి, పిల్లి సంతోష్, వడ్ల శ్రీను, పుట్ట బలరాజు, అశోక్, గంగారాం, లింగం తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు వరం కళ్యాణ లక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



పేద కుటుంబాలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం అని పట్టణ బిజెపి అధ్యక్షుడు నర్సింలు అన్నారు. మండలం లోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. వాటిని లబ్ధిదారులు సద్వినియోగం ఆయన కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
05-03-2024


## మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ సోమవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 5న పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఉదయం10గంటల నుండి మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆటల పోటీలో మహిళలకు మ్యూజికల్ బాల్, త్రో బాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్ ల తోపాటు స్త్రీలను గౌరవించడం ప్రపంచ ఆవశ్యకతను తెలియజేయుట అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏరియా ఉద్యోగుల భార్యలు, పిల్లలు చుట్టుపక్కల గ్రామాల మహిళలు, ఏరియాలోని మహిళలందరూ ఈ పోటీలో పాల్గొనాలని కోరారు. పోటీలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని సోమవారం వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ఐఏఎస్ హాజరవుతారని అదేవిధంగా జిల్లా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, సంధ్యారాణి, వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన మహిళా జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై మహిళా దినోత్సవ వేడుకలను దిగ్విజయం చేసి మహిళా చైతన్యాన్ని చాటుకోవాలని కోరారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ చంద్రశేఖర్ లు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బి బీరయ్య, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా నిరుద్యోగులకు శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చు దిశగా, సామాజిక బాధ్యతగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తుందని ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో సింగరేణి ఏరియా సిఎస్ఆర్, రీజనల్ డైరెక్టరేట్ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినర్షిప్ (ఆర్డిఎస్డిఇ) హైదరాబాద్ ఆద్వర్యంలో 24 మంది అభ్యర్థులకు గ్యాస్ అండ్ అర్క్ వెల్డింగ్ కోర్సులను ఆయన ఐసిడిఎస్ రీజినల్ డైరెక్టర్ కే శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్యాస్ అండ్ ఆర్క్ వెల్డింగ్ కోసం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక నిరుద్యోగ యువత ఇటువంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఎస్డిఎస్ (తెలంగాణ ఆర్డిఎస్డిఇ) జాయింట్ డైరెక్టర్ విద్యానంద్, ఎన్ఎస్టిఐఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ పికె చందేల్ ప్రమోద్, హైదరాబాద్ ఎన్టిఐ వి ట్రైనింగ్ అధికారి బి నరసింహ ప్రసాద్, ఎస్డిఎస్ (హైదరాబాద్ ఎన్టిఐ వి) అసిస్టెంట్ డైరెక్టర్ సి గోపినాథ్, ఎంవిటిసి మేనేజర్ శంకర్, ఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీని బద్నాం చేయడం సరికాదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఇటీవల ఏరియా స్టోర్ లో కాంట్రాక్ట్ సూపర్వైజర్ కు సింగరేణి కార్మికుడికి జరిగిన వ్యక్తిగత గొడవల్లో అనవసరంగా ఏఐటీయూసీ యూనియన్ ను, స్టోర్స్ పిట్ కార్యదర్శిని బద్నాం చేయడం సరికాదని ఏఐటీయూసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు జెట్టి మల్లన్న, వి ప్రభాకర్ లు తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నిజా నిజాలు తెలుసుకోకుండా ఏరియా స్టోర్స్ ఏఐటీయూసి పిట్ కార్యదర్శిని బద్నాం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేయకుండా, నిజ నిజాలు తెలుసుకొని స్పందించాల్సిందిగా సూచించారు. కాంట్రాక్ట్ సూపర్వైజర్, సిఐటియు నాయకుడు ఇద్దరు కలిసి ఏఐటీయూసీ పై, స్టోర్స్ పిట్ కార్యదర్శి పై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఇదే కాంట్రాక్ట్ సూపర్వైజర్ గతంలో స్టోర్స్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించకుండా, వారిని వేధింపులకు గురి చేసినప్పుడు సిఐటియు నాయకుడు ఏం చేశాడని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులపై సిఐటియు కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గత రెండు నెలలుగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందడం లేదని, కాంట్రాక్ట్ సైతం రావడం లేదని, ఇటువంటి కార్మిక సమస్యలపై పోరాడాల్సిందిగా సూచించారు. కార్మికుల సమస్యలపై సిఐటియు చిత్తశుద్ధిగా పోరాడితే వారితో పాటు కలిసి పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కానీ ఇటువంటి చర్యలకు పాల్పడి, ఏఐటీయూసీ ని బద్నం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. తక్షణమే ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శికి, ఏఐటీయూసి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# తొలగించిన ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులను విధుల్లోకి తీసుకోవాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న వారికి విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ నర్సింగ్ ఆఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిందని, నిజామాబాద్ జిల్లాలో పదిమందికి రాత్రికి రాత్రి డ్యూటీలకు ఆపివేయడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారాన్నారు. కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి కుటుంబాలకు దూరంగా ఉంటూ అనేక రకాలుగా సేవలు అందించారని, ఉద్యోగంలో ఎన్ని ఆటంకాలు వచ్చినా విధులు నిర్వర్తిస్తున్న వీరిని తొలగించడం సరికాదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పర్మనెంట్ నర్సింగ్ ఆఫీసర్ల స్థానంలో పనిచేసిన వీరిని తొలగించడం అన్యాయమని, వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ పద్ధతిలో అందరిని యధావిధిగా కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన వీరిని తొలగించడంతో కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, శకుంతల, దివ్య, రేవతి, శ్రీలత, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## కేకే ఓసిపి కార్మికుల సమస్యలు పరిష్కరించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి కార్మికులు ఎండ తీవ్రత నుండి రక్షణ కల్పించడంతోపాటు వారి సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చలు కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఓసిపి ని సందర్శించి, ఓసిపి కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలం ఎండ తీవ్రత ఉన్నందున క్వారీలో అదనపు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, టవల్ లు ఇవ్వాలని, మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేయాలని, క్వారీలో మంచినీటి సదుపాయం కొరకు కుండలు ఏర్పాటు చేయాలని కోరారు. రెస్ట్ షల్టర్ పైన తుంగ గడ్డి వేసి చల్లదనం కల్పించాలన్నారు. మహిళా కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెచ్ఈఎంఎం సెక్షన్ లో ఉన్న టెక్నికల్ సిబ్బందికి పనిముట్లు పెట్టుకోవడానికి పెట్టలు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్లో మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయాలని కోరారు. వివిధ సమస్యలపై ఆయన ఓసిపి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్, నాయకులు గుమాసా తిరుపతి ఓసిపి పిట్, సేఫ్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతను కాపాడుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మనుషులు ఒకరిపై ఒకరు ప్రేమ కలిగి, సహోదర భావం తో మెలుగుతూ, దేశ ఐక్యతను కాపాడుకోవాలని షోలోమ్ ఫెలోషిప్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏలియా, ఉపాధ్యక్షుడు జాన్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పాస్టర్లందరు కలిసి, పట్టణ ప్రజల క్షేమము, రాబోయే లోక్ సభ ఎన్నికల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రిస్టియన్స్ మందిరములపై జరుగుతున్న దాడులను ఖండించారు. పట్టణంలో దేవుని పని చేయు పాస్టర్లందరూ ట్రస్టులో సభ్యత్వం కలిగి, ట్రస్టు నిబంధనలకు అనుగుణంగా, లోబడి పట్టణ ప్రజలకు కొరకు ప్రార్థించాలని భక్తులకు, పాస్టర్లకు పిలుపునిచ్చారు. యేసుక్రీస్తు సైతం మనుషులను ప్రేమించి, వారికి క్షేమాన్ని కోరాడని జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఆనంద్, జాయింట్ కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి సోలోమోను, పాస్టర్లు మైకేల్, ఉపేందర్, సోలోమోను, యేసు పాదం, విలియమ్స్, రాజు, శామ్యూల్ రాజు, జబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 131 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 131 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ అదనపు కలెక్టర్ కిరణ్మయి, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులు పంపిణి

### హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, మేయర్ నీతు కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నగరం లోని న్యూ అంబేద్కర్ భవన్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షాదీ ముబారక్ పథకం పెళ్లి చేసిన ఆడబిడ్డ కుటుంబానికి భారం కాకుండా ఆర్థిక సహాయం కింద లక్ష నూటపదహారు రూపాయల విలువ గల చెక్కులను నగరంలో 316 మంది లబ్దిదారులకు ఈ రోజు అందించడం జరిగిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం కూడా సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ అనే లక్ష్యంతో పని చేస్తుందని, ఇందూర్ అర్బన్ లో మైనారిటీల అభివృద్ధి, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక ద్రుష్టి పెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కూమర్ గౌడ్, నగర మేయర్ దండు నీతు కిరణ్, బీజేపీ మున్సిపల్ డీప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్, బైకన్ సుధ, బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఖైజార్ చౌష్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశ వేణు, నార్త్, సౌత్ మండలం ఎమ్మార్వో లు, ఆర్ఐలు, బీజేపీ నాయకులు, ఆనంద్, పవన్ ముందడ, మఠం పవన్, సందీప్, స్వామి యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
05-03-2024


# కేసీఆర్ నిర్వాకం వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని, కేసీఆర్ నిర్వాకం వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది. ఖజానా లో నిదులు లేకున్నా తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ పథకాలకు నిదులు కేటాయించామని బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో గృహజ్యోతి పథకాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంబించారు. ఈసందర్బంగా ఆయన లబ్దిదారులలో ఇండ్ల వద్దకు వెళ్ళి మీటర్ రీడింగ్ తీసి జిరో బిల్లులు లబ్దిదారులకు అందజేసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... బోధన్ నియోజక వర్గంలో గృహజ్యోతి కోసం 80 శాతం డాటా సేకరణ పూర్తయిందని మరో 20 శాతం డాటా సేకరణ త్వరలో పూర్తవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినా నిదుల కొరతను లెక్క చేయకుండా రైతుబందు రైతుబీమా అమలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈపథకాల అమలులో ప్రజలు ఎలాంటి అపోహలకు పోవద్దని, దృష్ఫచారాలను నమ్మవద్దని అన్నారు. ప్రభుత్వ పథకాలలో గ్రామ పంచాయతీ కార్మికులకు మొదటి ప్రాముఖ్యత కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకం ఏదైనా ముందుగా గ్రామ పంచాయతీ పారిశుద్య కార్మికులకు లబ్ధి చేకూర్చిన అనంతరం మిగితావారికి వర్తింప చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్పర్సన్ రజితాయాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు పులిశ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిరడి రవికుమార్, ఎడపల్లి మాజీ సర్పంచ్ లు శంకర్ నాయుడు, ఎల్లయ్యయాదవ్, పార్టీ నాయకులు బిల్లా రాంమోహన్, లింగం, సొసైటీ చైర్మన్ లు పోల మల్కారెడ్డి, కరుటూరి నారాయణ, ప్రమీల, అమానుల్లా షరీఫ్, రాంగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ భక్తి ఉద్యమాన్ని, ఆధ్యాత్మిక చింతనను రగిలించారు

### అంటరానితనాన్ని, అసమానతలను తొలగించాలని కోరారు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




సంత్ రవిదాస్ భక్తి ఉద్యమాన్ని, ఆధ్యాత్మిక చింతనతో పాటు అంటరానితనాన్ని అసమానతలను తొలగించాలని కోరారని నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి. ఆర్. శివప్రసాద్ ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ జయంతి ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ రవిదాస్ ఒక భక్తి ఉద్యమాన్ని ఒక ఆధ్యాత్మిక చింతనను రగిలించి ఈ అంటరానితనాన్ని, అసమానతలను తొలగించాలని కోరారు. ఒకపక్క మతమార్పిడులు అనేకం జరుగుతా ఉంటే తను ఈ భక్తి మార్గాన్ని ముందు తీసుకెళ్లి అనేక మందిని తన శిష్యులుగా చేసుకొని వారి ప్రవచనాలను వారికి వినిపించడం జరిగిందన్నారు. వారి బాటలోనే భారతీయ జనతా పార్టీ కూడా పయణిస్తుందని, వారిని మార్గదర్శక తీసుకుంటుందని తెలియజేశారు. వారినీ ప్రేరణగా తీసుకొని అందరూ నడచుకోవాలని కోరారు. ఇందులో భాగంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించిన బిబిసి స్కూల్, స్కాలర్ స్కూల్, వసుధ స్కూల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, సాయి సంజీవ్ కెప్టెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సాధించడం విద్యార్థినిలు, యువతలకే అంకితం

### నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించడం వెనుక అంకితభావంతో పట్టుదలతో కృషి చేస్తూ శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు, యువతులకు అంకితం చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ సునీత కుంచాల ప్రకటించారు. మీ అందరి పట్టుదల, కృషితోనే ఇది సాధ్యమయ్యిందని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించాలనే సదాశయంతో గత జనవరి 27వ తేదీన మొదటగా 700 మంది బాలికలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇప్పటివరకు 14 వేల మందికి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. తాజాగా నిర్వహించిన కార్యక్రమానికి కూడా తమ అంచనాలకు మించి విద్యార్థినులు, వివిధ శాఖల ఉద్యోగినులు హాజరై లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా టైక్వాండో మాస్టర్, జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. మనోజ్ కుమార్ గత కొన్ని రోజులుగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని విద్యాసంస్థలలో తిరుగుతూ వారికి శిక్షణను ఇచ్చి ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. అంతేకాకుండా ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా జడ్జి సునీత కుంచాలను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ ఎస్ గోవర్ధన్ రెడ్డి, ఇండియా, ఏషియా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి వసుధ తో పాటు ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తోడ్పాటును అందించిన జిల్లా యంత్రాంగం, పోలీస్, జిల్లా విద్యాశాఖకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాసంస్థలకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు తదితర శాఖల అధికారులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా నేటి సమాజంలో మహిళలు, విద్యార్థులు, యువతులు ఆత్మ రక్షణ కోసం ఇతరులపై ఆధారపడకుండా స్వీయ రక్షణ దిశగా ఇక్కడ నేర్చుకున్న ఈ శిక్షణను నిరంతరం తమ జీవితంలో అలవర్చుకోవాలని కోరారు. అదే ప్రధాన అంశంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఈ ప్రయత్నాన్ని చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటూ దీనికి సహకరించి ఏర్పాట్ల కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# దినచర్యలో క్రీడలను ఒక భాగంగా అలవర్చుకోవాలి

### శారీరిక, మానసిక దృఢత్వంతోనే విధి నిర్వహణ సులభతరం

### తెలంగాణ రాష్ట్ర ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. వరుణ్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

ప్రతి ఒక్కరూ దినచర్యలో క్రీడలను ఒక భాగంగా అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. వరుణ్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ట్రాన్స్కో ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్ లో ఫుట్బాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ క్రీడల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ప్రతిరోజు మనం వ్యాయామం చేసి మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. అప్పుడే మనం ప్రతిరోజు మన విధి నిర్వహణలోనూ ప్రతిభ చూపగలరన్నారు. మనకు ఉన్న పని ఒత్తిడిని జయించడానికి ముఖ్యంగా క్రీడలు దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్రీడల్లో పాల్గొనడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. నిజామాబాద్ ఆపరేషన్ ఎస్ ఈ ఆర్. రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సి ఈ శ్రీరామ్ ప్రసాద్, స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, రమేష్ బాబు, కామారెడ్డి ఎస్ ఈ సూర్య నరసింహారావు, ఎస్సీ ట్రాన్స్కో గోపి స్పోర్ట్స్ సెక్రెటరీ, ఉత్తం కోశాధికారి, తోట రాజశేఖర్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, గంగారాం నాయక్ జాతీయ కబడ్డీ కెప్టెన్, సురేశ్ కుమార్, డి ఈ లు ఎమ్. శ్రీనివాస్ రావు, డి. వెంకటరమణ, రాజేశ్వర రావు, జాడే ఉత్తమ్, ఎండి ముక్తార్, షాలియా నాయక్, గణేష్, ప్రభాకర్, సీనియర్ క్రీడాకారులు వర్మ మూర్తి, జాన్సన్, రామారావు, కిషన్, సునీత, ప్రజ్ఞ, పఠాన్, పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్


టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద బలహీనవర్గాల ప్రజల కోసం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గృహ జ్యోతి జీరో బిల్ 200 యూనిట్ల లోపు ఎలక్ట్రిసిటీ వాడిన వారి అందరికీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా జీరో బిల్లును ఆయన అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ప్రారంభించిన ఆరు పథకాల్లో భాగంగా సోమవారం ఈ పథకం ఒకటి పేదవారికి, బలహీనవర్గాల వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. మొదటి విడతలు జీరో బిల్లు రానివారు నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు ఉండి 200 యూనిట్ల లోపల వినియోగించిన ప్రతి ఒక్క వినియోగదారుడికి ఉచిత విద్యుత్తు వర్తిస్తుందన్నారు. వారు వెళ్లి మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజా పాలనలో అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మాది చేతల ప్రభుత్వం అని, తప్పకుండా ఆరు గ్యారెంటీలను తెలంగాణలో అమలు పరుస్తామని చెప్పారు. ప్రజలందరి ఆశీర్వాదంతో మా ప్రభుత్వ ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎలక్ట్రిసిటీ డిఈఎం శ్రీనివాసరావు, ఏడిఈ టౌన్ 2 తోట రాజశేఖర్, అసిస్టెంట్స్ అకౌంట్స్ ఆఫీసర్ గంగారాం నాయక్, స్థానిక కార్పొరేటర్ మృదుల, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కుద్దూస్ కార్పొరేటర్, కేశ వేణు, గడుగు గంగాధర్, నరాల రత్నాకర్, బొబ్బిలి రామకృష్ణ, రాంభూపాల్, రామకృష్ణ, విపుల్ గౌడ్, రాజేంద్రప్రసాద్, బంటు బలరాం, స్థానిక డి2 సెక్షన్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది లక్ష్మణ్, రాజయ్య, సమియోద్దీన్, గౌస్, కృష్ణ, లక్ష్మీనారాయణ, రాములు, స్పాట్ బిల్లర్ వినయ్, చాంద్, స్థానిక వినియోగదారులు పాల్గొన్నారు.

# ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియమింపబడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ ను బోధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తాహెర్ నివాసంలో ఆయన ను కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, పిట్ల సత్యం, మీర్ నజీర్ అలీ, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, నాయకులు ఇంద్రకరణ్, షర్ఫుద్దీన్, అర్షద్ పాషా, కౌటిల్య, వినోద్, మయూర్, సందీప్, తదితరులు ఉన్నారు.

# హార్హులకు కళ్యాణాలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్



మాక్లూర్ మండల కార్యాలయములో సోమవారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ చెక్కుల పపిణి కార్యక్రమము చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారు విఠల్ రావు, ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం, హర్హులైన పేదకుటుంబాల తలితండ్రులు తమపిల్లలకు కళ్యాణం జరిపిస్తే, ఆడపిల్లల తలితండ్రులకు పెండ్లిబారం కొంతైనా తగ్గించేవిదంగ 100116 రూపాయలు అందిస్తున్నదని అన్నారు. ప్రజలు పార్టీలకు అతితంగాయుండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు ఎం ఆర్ ఓ షబ్బీర్, ఎం డి ఓ శ్రీమతి క్రాంతి, ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, బీజేపీ మండల అధ్యక్షులు రామావత్ సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు నిన్న అనగా 03.03.2024 రోజు రాత్రి 7:30 గంటలకు తొండ గ్రామ శివారులో రెడ్డి మల్ల వెంకటయ్య వ్యవసాయ భూమిలో ఉన్న తాడిచెట్టు ఎక్కుతున్న వ్యక్తి ఈరెంటి యాదగిరి తండ్రి సోమయ్య వయసు 53 సంవత్సరాలు అను వ్యక్తి తాడిచెట్టు ఎక్కి తాటి చెట్టు నుంచి కిందపడి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలుస్తుంది. మృతుడికి ఇద్దరు భార్యలు, ఇద్దరు కొడుకులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇట్టి మృతిపై మృతుడి మొదటి భార్య ఈరెంటి ఎల్లమ్మ ఈరోజు ఉదయం 8 గంటలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించనైనది అని నీకోలాస్ తెలియజేసారు పూర్తి వివరాలు తెలియాల్సింది

TIMES OF VARTHA (05-03-24)_times of varha main (13-2).qxd 3/5/2024 6:32 AM Page 6



## ఎడపల్లి పిహెచ్సిని సందర్శించిన రాష్ట్ర పర్యవేక్షకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలో రెండో రోజు కొనసాగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఇమ్యునైజేషన్ రాష్ట్ర, జిల్లా పర్యవేక్షకులు తనిఖీ చేశారు.సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు ఇంటింటికి తిరుగుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను పంపిణీ చేస్తున్నారు ఈ క్రమంలో రాష్ట్ర పర్యవేక్షకులు శ్రీకర్, జిల్లా పర్యవేక్షకులు వెంకటేశ్ లు పరిశీలించారు. ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి వారు సూచించారు. 100% పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పల్స్ పోలియో చుక్కల పంపిణీ పై మండల వైద్యాధికారి వినీత్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాములు, రాజేశ్వర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్




మాక్లూర్ మండల కేంద్రములో నిజామాబాద్ ఎంపీ బండి సంజయ్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు సోమవారం దహనంచేశారు.పొన్నం ప్రభాకర్‌పై, బండి సంజయ్ అనుచిత వాక్యాలు చేసినందుకు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున మండల కార్యాలయము ముందర రోడ్డుపై బండి సంజయ్ డౌన్ డౌన్ అంటూ ఆయన దిష్టి బొమ్మను ధహనం చేశారు. కార్యక్ర మములో మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, జిల్ల రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్,మాక్లూర్ సొసైటీ ఇంచార్జ్ ఛైర్మెన్ బూరోళ్ల అశోక్,సొసైటీ మాజీ వైస్ ఛైర్మెన్ లచ్చురెడ్డి. మండల ఉపాధ్యక్షులు గంగాధర్, జిల్ల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్, మైనార్టీ మండల అధ్యక్షులు హాలీమ్. నాయకులు బ్యాగరి రాజు, ఆరిఫ్, స్వామి, అన్ను,కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల మధ్య ఘర్షణ కలచివేసింది

**ఒకరికి ఉద్యోగంతో పాటు వెంకట్ కుటుంబాన్ని ఆదుకోవాలి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని బోధన్ లో గల బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థుల మధ్య ఘర్షణలో డిగ్రీ విద్యార్థి వెంకట్ మరణించడం తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కారణాలు ఏవైనా ఇలాంటి ఘటనలు బాధిత కుటుంబానికి తీరని శోకాన్ని మిగులుస్తాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ విషయమై నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమీషనర్ కమలేశ్వర్ తో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత బాధిత వెంకట్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్సీ కవిత జిల్లా అధికారులను కోరారు.

## కలెక్టరేట్ ఎదుట వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

**కోడలి నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ కలెక్టర్ కు వేడుకోలు**

**మరణించిన కొడుకు ఉద్యోగం చేస్తున్న కోడలు అత్తమామలను పట్టించుకోని వైనం**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిన వృద్ధ దంపతులు వివరాలలోకి వెళ్ళితే పోలీస్ ఉద్యోగం చేస్తున్న ఒక్కగానొక్క కొడుకు తమను ఎంతో సంతోషంగా చూసుకుంటాడని ఆనందపడ్డారు ఆ తల్లిదండ్రులు కొడుకు కులాంతర వివాహం చేసుకున్నప్పటికీ ఆమోదించి అక్కున చేర్చుకున్నారు నిండు నూరేళ్లు ఉండాల్సిన కొడుకు చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో కానరాని లోకాలకు వెళ్లడంతో కన్నీరు మున్నీరయ్యారు.. కొడుకు ఉద్యోగం కోడలికి రావడంతో సంతోషపడ్డారు ఉద్యోగం చేస్తున్న కోడలు పట్టించుకోకపోవడంతో ఆవేదన చెంది సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆత్మహత్య ప్రయత్నంకు ఒడిగట్టిన వృద్ధ దంపతుల సంఘటన అందరిని కలచివేసింది. తెలిసిన వివరాల ప్రకారం మొనగాల గ్రామానికి చెందిన పిడమర్తి ఎలిశమ్మ వెంకన్న దంపతులకు చిరంజీవి అనే కుమారుడు ఉన్నాడు. ఆయన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తూ కులాంతర వివాహం చేసుకొని 6-6-2022లో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. భర్త చిరంజీవి మరణించడంతో కోడలు బొమ్మన బోయిన రజినీకి డిజిపి కార్యాలయం హైదరాబాదులో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం ఇచ్చారు. 28-8-2023న వయోవృద్ధులైన చిరంజీవి తల్లిదండ్రుల పోషణ కోసం కోదాడ ఆర్డిఓ రజిని జీతం నుంచి ప్రతినెల 5000 ఇచ్చేలా నిర్ణయించారు. అలాగే చిరంజీవికి ఉన్న ఆస్తిలో ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ ను మూడు వాటాలుగా తీర్మాణంచి ఒక వాటా చిరంజీవి తల్లిదండ్రులకు, మరో వాట ఒక్క అమ్మాయికి, ఇంకో అమ్మాయికి ప్రభుత్వం నుంచి వచ్చే ఉద్యోగం రజినీకి ఇచ్చేలా ఒప్పందాలు చేశారు. ఈ ఒప్పందానికి అంగీకరిస్తూ రజిని సంతకాలు చేసినప్పటికీ అమలు చేయకుండా తాను డిజిపి కార్యాలయంలో ఉద్యోగస్తురాలినని తనను ఎవరు ఏమీ చేయలేరని ఎలాంటి బెనిఫిట్స్ మీకు ఇవ్వలేనని దిక్కున చోట చెప్పుకోవాలంటూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. మనమరాళ్లను కూడా చూడకుండా కులం పేరుతో దూషించి మమ్మల్ని ఎన్నోసార్లు ఇంటి నుంచి బయటకు గెంటి వేసిందని రిక్షా తొక్కి కాయ కష్టం చేసి చదివించి ప్రయోజకుడ్ని చేసిన కొడుకు ఉద్యోగం సాధించి కానరాన్ని లోకాలకు వెళ్లాడని ఇప్పుడు మాకు దిక్కు ఎవరని ప్రశ్నించారు. తిండి కూడా లేని నిరుపేదలమని మా యందు దయవుంచి జీవన భృతి కల్పించాలని వారు జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులను వేడుకున్నారు.

# రిజర్వేషన్‌లో మహిళలకు జరుగుతున్న అన్యాయంపై 8న ధర్నా చౌక్‌లో నిరసన

**కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వని ప్రధాని పెద్దన్న ఎలా అవుతారు**

**ప్రజాప్రతినిధుల విషయమై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము**

**ఓటుకు నోటు కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేసును కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేయాలి**

**సోనియాను బలిదేవత అన్న సీఎం ఇవాళ సోనియా, రాహుల్ ను తెలంగాణ నుంచి పోటీకి ఆహ్వానిస్తున్నారని ఎద్దేవా**

**ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీవ్ర అన్యాయం**

**ప్రభుత్వం కొత్తగా జీవో నంబర్-3ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి**

**మహిళా దినోత్సవం రోజున ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్లతో ధర్నాలో పాల్గొంటాం**

**33 శాతం రావాల్సిన రిజర్వేషన్ పూర్తిగా వెనక్కి పోయింది**

**రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉంది**

**మీడియా సమావేశంలో నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ధర్నా చౌక్ లో నిరసన వ్యక్తం చేయనున్నట్లు కవిత ప్రకటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపనున్నట్లు తెలిపారు. మార్చ్ ఎనిమిదో తేదీన జరిగిన ధర్నాకు మిగతా వాళ్లు కూడా కలిసి రావాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఇస్తున్న ఉద్యోగ నియామకాలు అన్నీ కేసీఆర్ చేపట్టినవేనని రేవంత్ సర్కార్ ఇచ్చిన నోటిఫికేషన్ డీఎస్సీ మాత్రమేనని చెప్పారు. గురుకుల నియామకాలను ఆరోహణా క్రమంలో నింపడం సరికాదని అన్నారు. తన నివాసంలో మీడియాతో కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం కొత్తగా జీవో నంబర్-3ను తీసుకొచ్చింది. ఈ జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. దీనికి నిరసనగా ఈనెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం రోజున ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్లతో ధర్నాలో పాల్గొంటాం.

నిరసన కార్యక్రమాలు చేపడతాం. మహిళలకు, అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోంది. 33 శాతం రావాల్సిన రిజర్వేషన్ పూర్తిగా వెనక్కి పోయింది. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. గురుకులా ల ఉద్యోగాల నియామకాల్లో మహిళలకు కేవలం 12 శాతం ఉద్యోగాలు మాత్రమే వచ్చాయని చాలా మంది మహిళలకు అన్యాయం జరిగినందున జీఓ నంబర్ 3ను తక్షణమే రద్దు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల రిజర్వేషన్ల విషయంలో ఆడబిడ్డలకు అన్యాయం చేయవద్దని గతంలోనే కోరామని, 626 ఉద్యోగాల్లో కేవలం 77 మాత్రమే ఆడబిడ్డలకు వచ్చాయన్నారు. 33 శాతానికి పైగా ఆడబిడ్డలకు ఉద్యోగాలు రావాల్సింది పోయి 12 శాతం మాత్రమే వస్తున్నాయని కవిత ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం హైకోర్టులో కేసు వేసిందని, మహిళలకు అన్యాయం చేయబోమని కేసీఆర్ అప్పీలుకు వెళ్లారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని పెద్దన్న అని సంభోదించిన సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటరిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ పెద్దన్న ఎలా అవుతాడో చెప్పాలన్నారు. అదేవిధంగాఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి ముద్దాయిగా ఉన్నారని, కేసును కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేయాలన్నారు కవిత. సోనియాను బలిదేవత అన్న సీఎం ఇవాళ సోనియా, రాహుల్ ను పోటీకి ఆహ్వానిస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని గుర్తు పెట్టుకొని ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ఓటర్లకు కవిత పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ సభలో ప్రధాని మోదీని రేవంత్ పెద్దన్న అని సంభోదించారని, దీంతో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని అర్థం అవుతుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని మోదీ.. ఎలా పెద్దన్న అవుతాడని ప్రశ్నించారు. ఇదే సమయంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీరు ఇవ్వకుండా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని కవిత మండిపడ్డారు. పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నీళ్లు ఇచ్చే ఆస్కారం ఉండి ఇవ్వకపోవడం రైతులపై కక్ష సాధింపు మాత్రమేనని కవిత కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.

## ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఒకటో తారీఖున అందజేయడం హర్షనీయం

**కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్**

**ఇన్కమ్ టాక్స్ సీలింగ్ ను 10 లక్షలకు పెంచే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలి**

**విలేకరుల సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉద్యోగులకు, పెన్షనర్లకు మొదటి తారీకున జీతాలు, పెన్షన్లు చెల్లించిన తెలంగాణ ప్రభుత్వానికి నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మొదటి తారీకున జీతాలు, పెన్షన్లు చెల్లింపులు జరుపుటకు అత్యంత కృషి చేసిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, మల్లు బట్టు విక్రమార్క కు, బోధన్ నియోజకవర్గ శాసనసభ్యుడు పి. సుదర్శన్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ముందుగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ సంస్థల్లో గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరి రెగ్యులర్ చేస్తూ నియామక ఉత్తర్వులు జారీచేసిన సీఎం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతోపాటు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండల మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని త్వరితగతిన రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఇన్కమ్ టాక్స్ సీలింగ్ ను 10 లక్షలకు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉద్యోగులకు అండగా నిలవాలని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన పిఆర్సి, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, పెండింగ్ బిల్లులు, డిఏలను త్వరితగతిన చెల్లింపులు చేసి ఇతరత్రా డిమాండ్లను అన్నింటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు అందరం రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, సతీష్, సలహాదారులు ఆకుల ప్రసాద్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవయ్య, మహిళ జిల్లా కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, ఇందిర, గీతా రెడ్డి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అధికారులను పల్స్ పోలియో కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ పీహెచ్ సి అర్వపల్లిలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఎంత మంది పిల్లలకు టీకా వేసారు ఆన్ లైన్ చేశారా లేదా అని తనిఖీ నిర్వహించారు. గ్రామాల్లో టీకాలు వేయని వారికి టీకాలు వేస్తున్నారా ఎంతమందికి వేశారు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్,సిహెచ్ఓ చరణ్ వీరయ్య,ఫార్మసిస్ట్ మాదివి పాల్గొన్నారు.

## పెన్ పహాడ్ మండలంలో పలు గ్రామాలు త్రాగునీరు రాక గగ్గోలు పెడుతున్న ప్రజలు

**లింగాల ఎక్స్ రోడ్డు వద్ద ఎం కె ఆర్ రైస్ మిల్ ఎదురుగా మిషన్ భగీరథ ఎయిర్ వాల్లను ఖరాబ్ చేసిన ప్రైవేట్ వ్యక్తులు**

**వాటర్ వృధాగా పోతున్న మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో మిషన్ భగీరథ వాటర్ నీరు వచ్చే క్రమంలో గేట్ వాల్ వద్ద అధిక నీరు వృధాగా పోవడంతో పలు గ్రామాల ప్రజలు మాకు త్రాగునీరుడు రావడం లేదని గగ్గోలు పెడుతున్నారు. లింగాల ఎక్స్ రోడ్డు వద్ద ఎం కె ఆర్ రైస్ మిల్లు ఎం కె ఆర్ రైస్ మిల్లు ఎదురుగా మిషన్ భగీరథ గేటు వాల్లను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఖరాబ్ చేయడంతో వృధాగా పోతున్న నీరు ఎన్నోసార్లు అధికారులకు ఫోన్ చేసి చెప్పిన పట్టించుకోకపోవడం లేదు పత్రికల్లో వచ్చినప్పటికీ మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించకపోవడంతో పెన్ పహాడ్ మండల పరిధిలోని పలు గ్రామాల ఆవాస ప్రాంతాల ప్రజలు త్రాగునీటికి కొట్టుమిట్టాడుతున్నామని తక్షణమే ఆ గేటు వానలో బాగు చేయించి మాకు త్రాగునీటి సమస్య ఎద్దడి లేకుండా ప్రతిరోజు మా మండలానికి భగీరథ నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేనియెడల కలెక్టర్ ఆఫీసును ముట్టరిస్తామని హెచ్చరించారు పెన్ పహాడ్ మండలంలోని పలు గ్రామాలలో త్రాగునీటి సమస్య బాగా ఎద్దడిగా ఉందని పలుమార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం తో పలు గ్రామాల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

TIMES OF VARTHA (05-03-24)_times of varha main (13-2).qxd 3/5/2024 6:32 AM Page 7



# యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సస్పెండ్

**సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్**

**బదిలీని తప్పించుకునేందుకు తప్పుడు సమాచారం అందజేసినట్లు ఎలక్షన్ కమిషన్ ఆరోపణ**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



గత తొమ్మిది నెలలుగా యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా పనిచేస్తున్న ఏ భాస్కరరావును ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా న్యూ ఢిల్లీ సిఫారసుల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ సోమవారం జి ఓ ఎం ఎస్ నెంబర్.113 తేదీ 3-3-2024 ద్వారా అతన్ని విదులనుండి సస్పెన్షన్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏ భాస్కర్ రావు భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా 17 జూలై 2023 లో పదవీ బాధ్యతలు చేపట్టారు. భువనగిరికి రాకమునుకో ఆయన జనగాం జాయింట్ కలెక్టర్‌గా నల్గొండ అదనపు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ భువనగిరి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనగాం అసెంబ్లీ నియోజకవర్గా లతో పాటు, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నకిరేకల్ తుంగతుర్తి, అసెంబ్లీ నియోజకవర్గాలు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వస్తాయి. ఏ భాస్కరరావు ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులో విధులు నిర్వహించే సమయాన యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాంగం అతని బయోడేటాను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కు పంపింది. అతనితోపాటు పంచాయతీరాజ్ అదనపు జిల్లా కలెక్టర్ పనిచేస్తున్న వీరారెడ్డి కూడా స్థానికత విషయంలో అతన్ని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వుల మేరకు బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. అయితే యాదాద్రి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్గా పనిచేస్తున్న ఏ భాస్కర్ రావు కూడా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పనిచేసినట్లు నివేదికలు పంపించినప్పటికీ ఊహించని పరిణామంగా అతన్ని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, భాస్కరరావు తన బదిలీని కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు సమాచారం అందించారంటూ నే, ప్రభుత్వ విధుల్లో అలసత్వం, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించే విధంగా నివేదిక అందించడం, ప్రభుత్వ ఉద్యోగిగా నిర్వహిస్తున్న విధుల్లో చిత్తశుద్ధి లోపించినట్లు ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియా భావిస్తూ అతని విధుల నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి కి గురవుతున్నారు. సస్పెన్షన్ సమయంలో ఏ భాస్కర్ రావు ప్రభుత్వ ముందస్తు అనుమతులు లేకుండా హైదరాబాద్ విడిచి వెళ్ళకూడదటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొనడం పట్ల పలువురు ఆశ్చర్య చకితులవుతున్నారు. ఇది ఏమైనా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సందర్భాలలో కలెక్టరేట్ కు వివిధ పనుల్లో వస్తున్న ప్రజల పట్ల ఆ ప్యాయంగా పలకరిస్తూ వారి పనులను సత్వరమే పరిష్కరించే విధంగా కింది సాయి ఉద్యోగస్తులకు ఆదేశాలు జారీ చేస్తూ ఉండేవారని పలువురు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీరాజ్ అదనపు కలెక్టర్ వీరారెడ్డి బదిలి పై వెళ్లినట్టు ఇతన్ని కూడా బదిలీపై వెళ్లే అవకాశం ఉండగా ఏకంగా ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఇతన్ని ఏకంగా విధుల నుండి సస్పెన్షన్ చేయటం జిల్లా ప్రజలకు షాక్ ను గురిచేస్తుంది.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**వర్ధన్నపేట మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి**


టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి:



హైదరాబాద్ గాంధీ భవన్ లో వర్ధన్నపేట మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వీరిని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ జెడ్పీటీసీతో పాటు వర్ధన్నపేట పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిన్నింటి వెంకటేశ్వర్, బక్కతట్ల రాజు యాదవ్, పూజారి శ్రీనివాస్ గౌడ్, బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్, అంగోతు శ్రీనివాస్, అంగోతు వీరన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, అనిమిరెడ్డి కృష్ణ రెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి, నునావత్ కీమా నాయక్, సోము, సురేష్, అంగోతు శ్రీనివాస్, బానోతు రమేష్, బానోతు భిక్షపతి, బానోతు వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మల్ రెడ్డి రంగారెడ్డి, చిలుక మధు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి సోమవారం రామోజీ ఫిలిం సిటీ విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి రామోజీ ఫిలిం సిటీలోకి సీఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.

## బిఆర్ఎస్‌కి బిగ్ షాక్, బిజెపిలో చేరిన బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



శంకర్‌పల్లి మున్సిపాల్టీలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా సోమవారం బిజెపి లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం శంకర్‌పల్లి పట్టణంలోని వాసుదేవ్ కన్నా నివాసానికి వెళ్లి వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ విష్ణు పంతులు సత్యనారాయణ లకు పార్టీ కండువాలు వేసి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరానని అన్నారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, బిజెపి బలపరిచిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని జోస్యం చెప్పారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా మరోసారి నరేంద్ర మోడీని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల, మున్సిపల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మహిళా నాయకత్వం సమాజానికి అవసరం : జ్యోతి బీమ్ భరత్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

మహిళా నాయకత్వం సమాజానికి అవసరమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో జ్యోతి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు మహిళ కమిటీలను వేశామని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలో వచ్చి అభివృద్ధి వైపు బాటలు వేస్తూ ఆత్మ ధైర్యంతో ముందుకు రావాలని, ముఖ్యంగా మహిళలు కూడా ప్రజాస్వా మ్యంలో ప్రజాప్రతి నిధులుగా ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని తెలియజేశారు. మండల, మున్సిపల్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పంక్షన్ హాలో ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కోదాడ, మోతె మండల కేంద్రంలోని స్వస్తిక్ పంక్షన్ హాలో గార్డెన్ ను ప్రారంభించి ఆమె మాట్లాడుతూ మండల కేంద్రం లో ఎలాంటి పంక్షన్ లు చేసుకోవాలన్న ఈ రోజు వరకు పంక్షన్ హాలో అందుబాటులో లేక పోవడంతో మండలానికి సుమారుగా నాలుగు నుంచి ఆరు కిలమీటర్ల మేర ప్రయాణం చేసి శుభకార్యాలు చేసుకోవడం ఇబ్బంది కారంగా ఉండటం తో యానాల వనిత జగదీష్ రెడ్డి పేరుతో యానాల సుదర్శన్ రెడ్డి ఏర్పాటు చేసిన నూతన పంక్షన్ హాలో తో పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో మండల కేంద్రం లో పంక్షన్ హాలో నిర్మాణం చేయడం శుభ పరిణామమన్నారు. నేషనల్ హైవే ప్రక్కనే ఉన్న ఈ పంక్షన్ హాలో కు వెళ్ళే తప్పుడు వచ్చే తప్పుడు జాగ్రత్తగా చూసుకొని ప్రయానింణిచాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో పంక్షన్ హాలో నిర్వాహకులు యనాల సుదర్శన్ రెడ్డి, వినిత జగదీష్ రెడ్డి , ఎంపిపి మూప్పాని ఆశ, జడ్పీ టిసి పందిళ్ళ పల్లి పుల్లారావు, మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , సామ చిన్న వెంకట్ రెడ్డి, బొడ్డు నర్సయ్య , గ్రామ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ముగ్గురు మృతి..

**ఒకరి పరిస్థితి విషమం**

**మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు**










టైమ్స్ఆఫ్ వార్త- వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని మోత్యతండాలో తెల్లారితే (మంగళవారం) దుర్గమ్మ పండుగ సందర్భంగా తాండాలో అందరూ సంబరాలలో ఉండగా, ఓ కుటుంబంలో విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్య తండాలో మంగళవారం దుర్గమ్మ పండుగ ఉండగా టెంట్(పాండా) వేస్తుండగా, ప్రమాదవశాత్తు11కెవి కరెంట్ వైర్లు తెగిపడి, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు భూక్య దేవేందర్, రవి, సునీల్ మరణించగా, మరొకరు భూక్యా చిన్ను పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం హాస్పిటల్ తరలించారు. తెల్లవారితే దుర్గమ్మ పండగ ఉండగా ఇలా జరగడంతో మోత్య తండాలో విషాదఛాయలు నెలకొన్నాయి.

**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు**

విద్యుత్ ప్రమాదానికి గురైన విషయం తెలియగానే ఎమ్మెల్యే నాగరాజు హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని, మృతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ఉద్యోగం పొందడం అదృష్టం

**ఏరియా జిఎం ఏ మనోహర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:




సింగరేణిలో ఉద్యోగం పొందడం ఎంతో అదృష్టమని ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. ఏరియాలోని ఎంవిటిసి లో సోమవారం నూతనంగా ఉద్యోగంలో చేరబోయే 40 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ఇండక్షన్ ట్రైనింగ్ క్లాసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా నూతనంగా ఉద్యోగంలో చేరబోతున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇండక్షన్ ట్రైనింగ్ క్లాసులు ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, నాలుగు రోజులు ఇంటర్నల్ ఫ్యాకల్టీ చే శిక్షణ ఇవ్వగా, ఒక్కరోజు ఎక్స్ టర్నల్ ఫ్యాకల్టీ చే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్రైనింగ్ క్లాస్ లో ఎలాంటి సందేహాలు ఉన్నా ఉద్యోగులు వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఎంవిటిసి మేనేజర్ శంకర్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్ర్యమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరు గ్యారంటీ ల పై అవగాహన కల్పిస్తూ అర్హులైన లబ్ధదారులకు అవకాశం కల్పించి ఆర్థిక అభివృద్ధి కి తోడ్పాటును అందించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు భవనాలు పరిధిలోని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్ రోడ్లు గాను రోడ్డు మరమ్మతులకు సుమారు 10 రోడ్లను 76.50 కోట్లతో ప్రతి పాదనలు చేయడం జరిగిందని, 7 చోట్ల హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి 36 కోట్లతోను ప్రతి పాదనలు సిద్ధం చేశానన్నారు. పంచాయతీ రాజ్ పరిధిలోని 48 బి టి రోడ్ల పునర్నిర్మాణానికి 72.77 కోట్లతోను, 110 కొత్త బి టి రోడ్ల నిర్మాణానికి 237 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు ఇటీవల ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడిన మోతె కు చెందిన దోసపాటి నాగయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పంధిళ్ళ పల్లి పుల్లారావు యం పి పి ముప్పాని ఆశ యం పి డి ఓ హారి సింగ్ తహసీల్దార్ సంఘ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు సికింద్రాబాద్, సంగారెడ్డిలలో మోదీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)..



సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను ఫ్లెక్సీలు, కటౌట్లు, కాషాయ జెండాలతో నింపేశారు. అధికారిక కార్యక్రమాల కోసం ఒకటి, రాజకీయ ప్రసంగం కోసం మరొకటి.. రెండు వేదికలను ఏర్పాటు చేశారు. ప్రధాని ముందుగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించి, తర్వాత బహిరంగ సభా వేదికపై ప్రసంగిస్తారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని మెదక్, జహీరాబాద్ లోక్‌సభ సీట్లతోపాటు సమీపంలోని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేలా ప్రధాని సభను నిర్వహిస్తున్నారు. కాగా ప్రధాని పర్యటన సందర్భంగా మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం ఉజ్జయని మహంకాళి అమ్మవారి ఆలయం, అక్కడి నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకునే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయనున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతీ హామీని నేరవేస్తుంది..

**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



దేవరుప్పుల మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని దేవరుప్పుల మండల వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 7 2023 నుంచి కొత్తగా పెళ్ళైన వారికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజులకే రెండు పథకాలను అమలు చేసిందని,ఫిబ్రవరి 27 మరో రెండు పథకాలను అమలు చేసిందని, మహిళలకు 500లకే గ్యాస్ సిలిండర్,200యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని,కానీ మన ప్రభుత్వం ఏర్పడి ఇంకా వందరోజులు కూడా కాలేదు కాబట్టి ఎవరూ కూడా నిరుత్సాహపడకండని,రేషన్ కార్డులు లేని వాళ్ళు అప్లై చేసుకుంటే వెరిఫికేషన్ చేసి త్వరగా రేషన్ కార్డులు వచ్చేటట్లు చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నేరవేస్తుందని అన్నారు.అనంతరం ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ముందుగానే మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సోమయ్య కుటుంబానికి ఆర్థికసాయం..

**దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల

దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల సోమయ్య మరణించగా వారి ఇంటికి వెళ్ళి సోమయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, రెడ్డి రాజుల రమేష్, ఈదునూరి రామచంద్రారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,బోనగిరి యాకయ్య,పల్లపు రవి, తోటకూరి రమేష్,చిలుకూరి చంద్రమౌళి, కొంగ అశోక్,రాసాల మల్లయ్య, ఉప్పుల యాదగిరి,చింత ఎల్లయ్య,ఉప్పుల కొండయ్య, కారుపోతుల యాకన్న,సురేష్, ఉప్పుల ప్రకాష్,ఉప్పుల నర్సయ్య,జోగు పిచ్చయ్య, జోగు యాదగిరి,ఉప్పుల మహేష్,ఉప్పుల రాములు, చింత కిరణ్,ఉప్పుల బాబు, చింత బాబు,ఉప్పుల అనిల్, యాకన్న,తదితరులున్నారు.

## భవిష్యత్ బిఆర్ఎస్‌దే

మొదటి పేజీ తరువాయి)..

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గతంలో న్యాయస్థానంలో కేసు వేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడం కోసం 420 హామీలు ఇచ్చిందని, అడ్డగోలుగా ఇచ్చిన హామీల అన్నింటిని తూ.చా తప్పకుండా అమలు చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి తరపున పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు సోమవారం ఖరారు చేశారు. నలుగురు అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను కేసీఆర్ ప్రకటించగా, అందులో ఇద్దరు సిట్టింగ్ ఎంపీలకు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించారు. నామా నాగేశ్వర్‌రావు ఖమ్మం నుంచి, మాలోత్ కవిత మహబూబాబాద్ (ఎస్టీ) స్థానాల నుంచి తిరిగి బరిలోకి దిగనున్నారు. ఇక కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి (ఎస్సీ) నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేస్తారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్, సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. ఆయా సమావేశాల్లో పార్టీ నేతలు చర్చించి అభ్యర్థుల పేర్లకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు కేసీఆర్ ప్రకటించారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాలకు సంయుక్త ఎన్నికల ఇన్‌చార్జిలుగా ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను కేసీఆర్ నియమించారు.

### నేడు ఉమ్మడి పాలమూరు నేతలతో భేటీ

లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో భాగంగా కేసీఆర్ మంగళవారం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు లోక్‌సభ నియోజవర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నేతలతో భేటీ అవుతారు. నాగర్‌కర్నూలు సిట్టింగ్ ఎంపీ పి.రాములు ఇప్పటికే బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఆయన కుమారుడు పి.భరత్‌ను బీజేపీ నాగర్‌కర్నూలు అభ్యర్థిగా ప్రకటించింది. మరోవైపు మహబూబ్‌నగర్ సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ దక్కదనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి బీఆర్ఎస్ తరఫున ఎవరు బరిలోకి దిగుతారనే ఆసక్తి నెలకొంది. అయితే మంగళవారం నాటి భేటీ తర్వాత అభ్యర్థులను ప్రకటించే అవకాశముంది.



# తెలంగాణ అభివృద్ధికి ఎంతో చేశాం..

మొదటి పేజీ తరువాయి)..



తన జీవితం తెరిచిన పుస్తకమనీ, దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తన కుటుంబ సభ్యులేనని భావించి జీవిస్తున్నానని చెప్పారు. మేరా భారత్..మేరా పరివార్ అని నినదించారు. మోడీ అంటేనే అభివృద్ధి గ్యారెంటీ అన్నారు. ఆదివాసీల గౌరవాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా చేశామని చెప్పారు. రానున్న 25 ఏండ్లలో కష్టపడి అగ్రదేశాల సరసన భారత్‌ను నిలుపుతానని హామీనిచ్చారు. వికసిత్ భారత్..వికసిత్ తెలంగాణ..దేశ అభివృద్ధిలో ప్రజల సహకారం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ ఆదివాసీల గడ్డ అన్నారు. ప్రపంచానికే మోడీ నాయకుడని కొనియాడారు. పదేండ్ల కాలంలో నీతివంత, సమర్ధవంతమైన పాలన అందించారని ప్రశంసించారు. బడుగు, బలహీన వర్గాల కోసం మోడీని మూడోసారి ప్రధానిని చేయాలని కోరారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు భవిష్యత్తు లేదని నొక్కి చెప్పారు. పదేండ్ల కుటుంబ పాలన నిర్వాహకం వల్లనే ఆ పార్టీకి ఈ స్థితి దాపురించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. రుణమాఫీ, మహిళలకు రూ.2500 హామీలేమయ్యాయని ప్రశ్నించారు. బీజేపీ నేత ఆర్.రమేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజరు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ కె.లక్ష్మణ్, బీజేపీ ఎల్పీ నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ సోయంబాపూరావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్‌బాబు, రామారావు పటేల్, నేతలు రమేశ్‌రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని సభలో బండి సీఎం అంటూ నినాదాలు

బహిరంగ సభ వేదికపై ఎంపీ బండి సంజరు చేరుకోగానే సీఎం..సీఎం అంటూ యువత నినదించారు. రెండు,మూడు నిమిషాల పాటు అట్లాగే నినాదాలు చేస్తుండటంతో దయచేసి నినాదాలు ఆపాలని చేతులు జోడించి వేడుకున్నారు. అయినా వినకపోవడంతో..గదవ పట్టుకుని బతిమిలాడుతున్నట్టు సైగలు చేయడంలో ఆ నినాదాలను ఆపారు. ప్రధాని హౌదాలో ఇందిరాగాంధీ తర్వాత 41 ఏండ్ల అనంతరం మోడీ వచ్చారని సభలో చర్చించుకోవడం జరిగింది.

# విద్యపై పెట్టే ఖర్చు..భవిష్యత్తుకు పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి)..



చేయాలన్నట్టు వ్యాడల్ పద్ధతిలో బీఆర్ఎస్ పాలన కొనసాగిందని విమర్శించారు. ఆ విధానంలో మార్పు రావాలి, పేదవాని జీవితం మారాలి, అందుకు విద్యే సరైన మార్గమని రేవంత్ అభిప్రాయపడ్డారు. మనవడి పెంపుడు కుక్క చనిపోతే పశువైద్యుని మీద కేసు పెట్టిన మాజీ సీఎం కేసీఆర్, ఆయన ప్రభుత్వంపై పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఆడబిడ్డల పక్షాన ఏం చేశారని ప్రశ్నించారు. పెంపుడు కుక్కకే కేసు పెడితే ఆడబిడ్డ చావుకు కారణమైన వారిని ఉరి తియ్యాలని వ్యాఖ్యానించారు. ఉద్యోగాల కోసం తెలంగాణ తెచ్చుకున్న యువత ఆకాంక్షలను బీఆర్ఎస్ నెరవేర్చలేదనీ, పైపెచ్చు కనీసం ఆ విషయాన్ని అడిగేందుకు కూడా అవకాశమివ్వలేదని గుర్తుచేశారు. అందుకే యువత ఆ నలుగురి (కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత)ని కొలువుల నుంచి తొలగించారని ఎద్దేవా చేశారు. అలా తొలగించినందుకే ఇప్పుడు వేలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో కూడా తీర్పు ఇవ్వాలని కోరారు.యధా రాజా తధా ప్రజా అన్నట్టు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ నియామకాల ప్రక్రియలో అడ్డంకులు లేకుండా ఉండేందుకు అధికారులు చాలా కష్టపడ్డారని కితాబిచ్చారు.

### సామాజిక బాధ్యతగా చేయండి

టీచర్‌లు అంటే కేవలం జీత, భత్యాల కోసం చేసే ఉద్యోగులు మాత్రమే కాదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. దేశంలోనే అనేక మంది ఉన్నతంగా ఎదగడం వెనుక ఉపాధ్యాయులు అందించిన బోధన ఉందని తెలిపారు. యువత వ్యసనాల బారిన పడకుండా విద్యతో పాటు సామాజిక బాధ్యతను నేర్పాలని సూచించారు.

### విశ్వాసం కల్పించేందుకే

రాష్ట్రంలోని యువతకు ఆత్మ విశ్వాసం కల్పించేందుకే నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. అంతే తప్ప కొంత మంది విమర్శిస్తున్నట్టు ప్రచారం కోసం కాదన్నారు. గడీల్లో బందీ అయిన పాలనను ప్రజల్లోకి తెచ్చామనీ, ఇప్పుడు ప్రజలకు స్వేచ్ఛ లభించిందని తెలిపారు. గత పాలనలో ఎప్పుడైనా సీఎంను చూశారా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడైతే రేవంతన్న అంటే వెంటనే వెనక్కి తిరిగి చూస్తున్నా..కదా?అని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల మధ్య స్పష్టమైన తేడాపై గ్రామాల్లోకి వెళ్లి చర్చించాలని కోరారు.

### ఓర్వలేక విమర్శలు: -డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

ఉద్యోగాల జాతరను తలపిస్తూ నియామకపత్రాలు అందజేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని విమర్శలు చేసినా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. నియామకాలన్నింటికి నోటిఫికేషన్లు వేయడమే కాకుండా ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

### గౌరవాన్ని నిలబెట్టుకోవాలి -మంత్రి పొన్నం

సమాజం టీచర్లను గురుదేవోభవ అంటూ గౌరవిస్తున్నదనీ, ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ టీచర్లకు సూచించారు. దేశాన్ని నిర్మించే విద్యార్థులను తయారు చేయాలని వారిని కోరారు. రాబోయే కాలంలో గ్రీన్ ఛానల్ ద్వారా గురుకులాలకు చెల్లింపులుంటాయని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివద్ధి అన్ని రకాలుగా ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కష్ణారావు, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన

**దళితుల సీలింగ్ పట్టా భూముల్లో ఆలయ నిర్మాణాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు మాజీ మున్సిపల్ చైర్మన్ ఫిర్యాదు.**

**ఆలయ నిర్మాణ యాజమాన్యంపై విచారణ జరిపి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి.**

**భూములు కోల్పోతున్న దళిత అసైనీలకు న్యాయం చేయాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉన్న భువనగిరి మండలం,భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని పగిడిపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో హైదరాబాద్ చెందిన మానేపల్లి వాజ్రాల వ్యాపారి ప్రభుత్వ వివిధ సంస్థల నుండి అనుమతులు లేకుండా, గతంలో దళితుల జీవనోపాధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మంజూరు చేసిన సీలింగ్ భూమి పట్టాభూములలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం ప్రాణ ప్రతిష్ఠ మట్టి కార్యక్రమాలపై విచారణ జరపాలంటూ భువనగిరి పురపాలక సంఘం మాజీ మున్సిపల్ చైర్మన్ దళిత సంఘాల నాయకుడు బర్రె జహంగీర్ సోమవారం ఉదయం యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు జై షిండే ను కలిసి వినతి పత్రం అందజేశారు.దళితుల సీలింగ్ అసైన్ పట్టాలలో గుడి నిర్మాణం చేపట్టిన యజమానులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు ధరించంగీర్ జిల్లా కలెక్టర్ తో కోరినట్లు ఆయన తెలిపారు. అంతేగాక అతను వివిధ సంస్థల పేరిట కొనుగోలు చేసిన భూములపై విచారణ జరిపి దళితులకు జరిగిన నష్టాన్ని పూరించేందుకు అతని నుండి ప్రభుత్వం ప్రభుత్వ మార్కెట్ ధరల కనుగుణంగా ఆర్థిక సాయం అందించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ జిల్లా కలెక్టర్ తో కోరామని తెలిపారు.

## ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామం లో గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండరామస్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం సాయంత్రం రామాలయంలో వేద పండితుల ఆశీర్వాదాలు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా నారగాని శ్రీనివాసరావు ఆలయ ధర్మకర్తల సభ్యులుగా వెచ్చ మంగయ్య ,ఎల్లంపల్లి చిన్నప్పారావు ,కంభం సునీత, గురిజాల జయకుమార్, మాగం వెంకటేశ్వర్లు ,బూర వీరబాబుచే ఇన్స్పెక్టర్ సమత ప్రమాణం చేయించారు.అనంతరం ఆలయ పాలకవర్గం సభ్యులు ని గ్రామస్తులు,గౌడ యూత్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఏసీ సులోచన ఈవో రామకోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం ఆలస్యం నాగమణి సీతంపేట సర్పంచ్ నారపోగు కొండలరావు ఎంపీటీసీ సభ్యులు కంభం సరోజిని మునుకుట్ల నాగరత్నం నారపోగు యాకోబు,కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండలకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, ముత్తినేని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు, అనగాని రామారావు, మునుకుంట్ల సుబ్బారావు,అంబాల వెంకన్న, మల్లెల, వెంకన్న యేసు గోపయ్య,వీరదాసు దేవాలయ భక్త బృందము మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066